తహసీల్దార్‌ను సన్మానించిన సర్పంచులు, ఎంపీటీసీలు



నవతెలంగాణ-లింగంపేట్

మండల తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్‌ను గురువారం సాయంత్రం మండలంలోని శెట్టిపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్, ఎంపీటీసీలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అయ్యపల్లి సర్పంచ్ జిలియా నాయక్, శెట్టిపల్లి ఎంపీటీసీ రూప్ సింగ్, బీఆర్ఎస్ మండల నాయకులు నాయకుడి సత్యనారాయణ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కిష్టాగౌడ్, బీఆర్ఎస్ నాయకులు గోనెలింగం, కిషన్ తదితరులున్నారు.

ప్రజాపంథా నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-ఎడపల్లి

మండల పోలీసులు గురువారం తెల్లవారుజామున సీపీఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఫిబ్రవరి 9న బ్లాక్ డే పాటించాలని రైతు సంఘాల పిలుపులో భాగంగా పోలీసులు అరెస్టు చేశారు. కేంద్రంలో ఉన్న మోడీ సర్కార్ రైతు కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా బ్లాక్ డే పాటించాలని పిలుపునిచ్చారు. పండించిన పంటలు గిట్టుబాటు ధరలు పెంచాలని, రైతులకు సమగ్రమైన చట్టం తీసుకురావాలని, ఉపాధి హామీ కూలీలకు రోజువారీ కూలి రూ.600 చెల్లించి సంవత్సరంలో 200 రోజులు పని దినాలు కల్పించాలని, కరెంటు ప్రయివేటును వ్యతిరేకించాలని, వివిధ సమస్యలపై గురువారం దేశవ్యాప్తంగా ఆందోళన చేయాలని పిలుపులో భాగంగానే నాయకులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో సీపీఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మల గంగాధర్, జిల్లా కార్యదర్శి రవి ఉన్నారు.

చిరుత మృత్యువాత

- గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ప్రమాదం
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఫారెస్టు అధికారులు
- పోస్టుమార్టం నిర్వహించి.. అంత్యక్రియలు



మృత్యువాతపడిన చిరుత



చిరుతకు అంత్యక్రియలు చేస్తున్న ఫారెస్టు అధికారులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రోడ్డు ప్రమాదంలో చిరుత మృత్యువాతపడింది. ఈ ఘటన ఇందల్‌వాయి ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని చంద్రయాన్‌పల్లి అటవీ ప్రాంతంలోని 44వ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. ఇందల్‌వాయి ఫారెస్ట్ రేంజ్ అధికారిణి హిమచందన, డిప్యూటీ రేంజ్ అధికారి అల్గోట్ శ్రీనివాస్ వివరాల ప్రకారం.. చంద్రయాన్‌పల్లి అటవీ ప్రాంతంలోని 44వ జాతీయ రహదారిపై చిరుత మృత్యువాతపడి ఉందన్న సమాచారం మేరకు నిజామాబాద్ ఎఫ్‌డీఓ రామ్ కిషన్, రేంజ్ అధికారిని హిమాచందన సిబ్బందితో ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. అక్కడి నుంచి చిరుతను ఇందల్‌వాయి మండల కేంద్రంలోని తిర్మన్‌పల్లి సెంట్రల్ నర్సరీకి తరలించారు. కాగా గురువారం ఇందల్‌వాయి మండల పశువైద్యాధికారి గంగ ప్రసాద్ సిబ్బందితో కలిసి మృత్యువాతపడిన చిరుతకు పోస్టుమార్టం నిర్వహించి అంత్యక్రియలు నిర్వహించారు. చిరుత మృత్యువాత ఘటనపై విచారణ చేపడుతున్నామని రేంజ్ అధికారిని హిమచందన తెలిపారు.

ఉదయం వస్తువులు అమ్మకం..

సాయంత్రం మారువేషం

- పలు ఇండ్ల వివరాలు ఆరాతీసి.. దొంగతనాలు చేస్తున్న గుర్తుతెలియని వ్యక్తులు
- గమనించి దేహశుద్ధి చేసిన గ్రామస్తులు



గుర్తుతెలియని వ్యక్తులను స్థంభానికి కట్టేసిన గ్రామస్తులు

నవతెలంగాణ-భిక్కనూర్

ఉదయం పూట కాలనీల్లో వస్తువుల అమ్మకం.. సాయంత్రం, రాత్రి వేళల్లో ఆడవేశం వేసుకొని 'అమ్మ అన్నం పెట్టండి..' అంటూ ఇంటింటికి తిరిగి ఇంట్లో ఎవరెవరు ఉంటున్నారో వివరాలు సేకరిస్తున్న వారిని గ్రామస్తులు పట్టుకొని కట్టేసి చితకబాదిన ఘటన బుధవారం రాత్రి భిక్కనూర్ పట్టణంలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. గత నాలుగు రోజుల నుంచి ఉదయం పూట గల్లీలలో తిరిగి వస్తువులు అమ్మడం, రాత్రి కాగానే 'అమ్మా జర అన్నం పెట్టవా.. అంటూ ఇంటి వివరాలు సేకరించి, అర్ధరాత్రి దాటిన తర్వాత తమ చేతివాటాన్ని చూపిస్తూ దొంగతనాలు చేస్తున్న వారిని గమనించిన స్థానికులు పట్టుకున్నారు. గత రెండు రోజుల క్రితమే ఆడవేశం వేసుకొని తిరుగుతున్న వారిని హెచ్చరించామని, అయినా మారకపోవడంతో బుధవారం రాత్రి సిద్ధ రామేశ్వర కమాన్ సమీపంలో ఓ ఇంటి వద్ద చీర ముసుగు వేసుకొని వెళ్లి 'అమ్మా జర అన్నం పెట్టవా' అంటూ వివరాలు సేకరించడాన్ని గమనించిన స్థానికులు బెదిరించారు. మరో వ్యక్తి కమాన్ సమీపంలో ఉన్న హార్వెస్టర్ వద్ద వస్తువులను దొంగలిస్తుండటంతో గమనించిన స్థానికులు ఇద్దరు వ్యక్తులను విద్యుత్ స్తంభానికి కట్టేసి చితకబాదారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఏది ఏమైనప్పటికీ రాత్రి సమయంలో ముమ్మరంగా పెట్రోల్ నిర్వహించి దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, అనుమానంగా తిరుగుతున్న వ్యక్తులను పట్టుకొని విచారణ జరిపి, దొంగతనాలకు పాల్పడుతున్న దుండగులను కఠినంగా శిక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

ఉపసర్పంచ్‌ల సమస్యలపై మంత్రికి వినతి




మంత్రిని సన్మానిస్తున్న ఉపసర్పంచ్‌లు

నవతెలంగాణ-పిట్లం

ఉపసర్పంచ్‌ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ఉప సర్పంచ్‌ల అధ్యక్ష, కార్యదర్శులు రాములు నాయక్, చందర్ రాథోడ్ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు హైదరాబాద్ పట్టణ నివాస గృహంలో అందజేసినట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవం, తదితర కార్యక్రమాల శిలాఫలకాలపై సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్‌ల పేర్లు ఉండేలా చూడాలని, ఉపాధిహామీ అకౌంట్‌ను సర్పంచ్, ఉప సర్పంచ్ జాయింట్ చెక్ పవర్ కల్పించాలని, సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్‌లకు గౌరవ వేతనం అందించాలని కోరారు. రాష్ట్రవ్యాప్త ఉపసర్పంచుల సమస్యలు పరిష్కరించి ఆదుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల ఉపాధ్యక్షులు, ఆయా జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు.

ఇనుప విద్యుత్ పోల్‌ను తొలగించండి



ఇనుప విద్యుత్ స్థంభం వద్ద కాలనీవాసులు

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణ కేంద్రంలోని కుమ్మరి గల్లి కాలనీలో ప్రమాదకరమైన ఇనుప విద్యుత్ పోల్‌ను తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు. గతంలో పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా తుప్పు పట్టిన ఇనుప విద్యుత్ పోల్‌ను తొలగించారే కానీ.. వర్షాకాలంలో ప్రమాదకరమైన ఇనుప విద్యుత్ పోల్‌ను విద్యుత్ అధికారులు తొలగించలేదు. స్థానికంగా అంగన్వాడీ స్కూల్ ఉన్న కారణంగా కాలనీవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇనుప విద్యుత్ పోల్ ఎప్పటికైనా ప్రమాదం ఉంటుందని విద్యుత్ అధికారులు స్పందించి ఇనుప విద్యుత్ పోల్ స్థానంలో సిమెంటు విద్యుత్ పోల్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ప్రవేశ అర్హత పరీక్షకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-ఎడపల్లి

తెలంగాణ గురుకుల బాలికల, బాలుర పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశ అర్హత పరీక్ష కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ గురుకుల బాలికల, పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ సుహాసినిరెడ్డి తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో వ్యక్తికి జైలు శిక్ష

నవతెలంగాణ-భిక్కనూర్

డ్రంకన్ డ్రైవ్ కేసులో వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్షతోపాటు రూ.200 జరిమానా విధిస్తూ కామారెడ్డి రెండవ అదనపు కోర్ట్ మెజిస్ట్రేట్ ప్రతాప్ గురువారం తీర్పునిచ్చినట్టు పోలీసులు తెలిపారు. భిక్కనూర్ మండల కేంద్రంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా.. మెదక్ జిల్లా రామాయంపేట మండలంలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన పోచయ్య(33) పట్టుబడగా కోర్టు జైలు శిక్ష విధించిందని పోలీసులు తెలిపారు.

ఉషోదయ ఆధ్వర్యంలో 13న ప్రాంగణ నియామకాలు

నవతెలంగాణ-బోధన్

పట్టణంలోని ఉషోదయ కళాశాలలో ప్రయివేట్ కంపెనీలో ఉద్యోగాల కోసం ప్రాంగణ నియామకాలను చేపట్టనున్నామని, కావున అర్హులైన విద్యార్థులు ఈ ప్రాంగణ నియామకాలను సద్వినియోగం చేసుకోవాలని ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ సూర్య ప్రకాష్, డైరెక్టర్ దుష్యంత్, ప్రిన్సిపాల్ గంగాధర్, టాస్క్ ఆర్.ఎం.శ్రీనాథ్, టీపీఓ హరికృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ నైపుణ్యాల అభివృద్ధి సంస్థ సౌజన్యంతో జన్ పాక్ట్ కంపెనీ వారు ఈ ప్రాంగణ నియామకాలను ఈ నెల 13వ తేదీన చేపడుతున్నారని, కావున 2022-23 సంవత్సరానికి చెందిన బీఎస్సీ, బీకాం, బీసీఏ, బీబీఏ, బీఈ, బీటెక్ విద్యార్థులు ప్రాంగణ నియమానికి హాజరై ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

వీరశైవ లింగాయత్‌లను ఓబీసీలో చేర్చండి

- జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్

నవతెలంగాణ-జుక్కల్

వీరశైవ లింగాయత్‌లను ఓబీసీలో చేర్చాలని కోరుతూ జాతీయ బీసీ కమిషన్ హన్సరామ్ గంగారామ్ అహిర్‌ను తెలంగాణ రాష్ట్ర బీసీ కమీషన్ సభ్యుడు శుభప్రద్, జహీరాబాద్ ఎంపీ వీరశైవ లింగాయత్ సమాజ ప్రతినిధులతో కలిసి వినతి పత్రం అందించారు. గురువారం దేశ రాజధాని ఢిల్లీలో బీసీ కమిషన్ కార్యాలయంలో తమ సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఎంపీ బీబీ పాటిల్ మాట్లాడుతూ.. వీరశైవ లింగాయత్ సమాజం అభివృద్ధి కోసం ఓబీసీలో చేర్చాలని వినతి పత్రంలో తెలిపారు. అనంతరం చైర్మెన్ సానుకూలంగా స్పందించారని లింగాయత్‌ల సమస్యలు తనకు తెలుసునని, త్వరలో నిర్ణయం ప్రకటిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఎంపీ బీబీ పాటిల్, తెలంగాణ రాష్ట్ర వీరశైవ లింగాయత్‌ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న పలువురు

వేతన పెంపుపై ఎండీఎం కార్మికుల హర్షం

నవతెలంగాణ-బోధన్

మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం వెయ్యి రూపాయల నుంచి మూడు వేల రూపాయలకు పెంచడం మధ్యాహ్న భోజన కార్మికుల పోరాట ఫలితమేనని జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రపాణి అన్నారు. గురువారం మధ్యాహ్నం భోజన కార్మికులతో ఆయన బోధన్ మండల విద్యాధికారి కార్యాలయం వద్ద విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల నుంచి మధ్యాహ్న భోజన కార్మికులు కేవలం రూ.1000 వేతనంపై ఎన్నో ఇబ్బందులు పడుతూ ఓపికతో పనిచేశారని అన్నారు. అప్పటినుంచి మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం పెంచాలని డిమాండ్ చేస్తూ నిరసనలు, ఆందోళనలు చేశారని పేర్కొన్నారు. దాంతో కార్మికుల పోరాటంతో ప్రభుత్వం దిగివచ్చి మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.3వేల గౌరవ వేతనం అందించేందుకు ప్రకటన జారీ చేసిందని హర్షం వ్యక్తం చేశారు. గత సంవత్సరం మార్చిలో ముఖ్యమంత్రి హామీ ఇచ్చినా అమలు చేయలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన జీవోను ఎప్పటి నుంచి అమలు చేయనున్నారో.. దానికి కావాల్సిన బడ్జెట్ ఎంత అవసరం ఉందో వాటి వివరాలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వేతన పెంపుదల జీఓను గత సంవత్సరం నుంచి అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మీ డివిజన్ మండల అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మి, రూపరెడ్డి, సబిత, అంజలి, గౌస్‌ఉద్దీన్, ఉషారాణి, భూమయ్య, సాయిలు కార్మికులు పాల్గొన్నారు.



చక్రపాణిని సన్మానిస్తున్న కార్మికులు

పసుపు రేటు ధమాల్

- సగానికి పడిపోయిన పసుపు ధర
- రెండు విధాలుగా రైతాంతానికి నష్టం
- ఈ యేడు తగ్గిన దిగుబడి
- సాగు తగ్గించుకుంటామంటున్న రైతన్నలు

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి



ఈ సీజన్‌లో పసుపు ధర అమాంతం పడిపోయింది. గతేడాదితో పోల్చితే ఏకంగా సగానికి రేటు పడిపోవడం రైతన్నలను తీవ్రంగా కలిచివేస్తోంది. గత సంవత్సరం ఈ సమయానికి రూ.8,500 పలికిన క్వింటా ధర.. ప్రస్తుతం కేవలం రూ.4000-రూ.4200 పలుకుతోంది. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు.. ఈ యేడాది భారీ వర్షాల వల్ల పంట దిగుబడి తగ్గిపోయిందని దిగులు చెందుతున్న రైతులకు మార్కెట్‌లో ధర తీవ్ర కలవరం పెడుతోంది. ప్రస్తుతం నిజామాబాద్ మార్కెట్‌లో గరిష్టంగా క్వింటాకు కేవలం రూ.5910 మాత్రమే పలకడం గమనార్హం. ఒక పసుపు డ్రమ్ము ఉడికించే వరకు రైతుకు అన్నీ ఖర్చులు కలుపుకుని రూ.3,700 వరకు ఖర్చు అవుతుంటే.. మార్కెట్‌లో ప్రస్తుతం రూ.2,500 వరకు మాత్రమే వస్తోందని రైతులు వాపోతున్నారు. ఈ విధంగా డ్రమ్ము పసుపుకు రూ.1200 వరకు నష్టపోతున్నామని, ఇకపై మెల్లిమెల్లిగా సాగు తగ్గిస్తామని రైతులు పేర్కొంటున్నారు.

వివరాలు మెయిన్‌లో..

ప్రారంభమైన మురికి కాలువ నిర్మాణ పనులు

- అడ్డుకున్న అధికార పార్టీ నేతలు
- మొదలైన ఇల్లు కూల్చివేత

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణ కేంద్రంలో మురికి కాలువ నిర్మాణ పనులు గురువారం ప్రారంభమయ్యాయి. గ్రామపంచాయతీ తీర్మానం చేసిన మేరకే 55 ఫీట్ల లోపల మురికి కాలువ పనులను ప్రారంభించారు. మొదటగా సిద్ధ రామేశ్వర కమాన్ వైపు పనులు మొదలుపెట్టగా 55 ఫీట్లలోపు ఇంటిని నిర్మించుకున్న కాలనీవాసులు, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారని అడ్డుకున్నారు. గతంలో గ్రామసభలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు గజ్జె సురేష్ గ్రామాభివృద్ధి కొరకు మురికి కాలువ నిర్మాణ పనులు మొదటగా నా ఇంటి నుంచి మొదలు పెట్టాలని గ్రామ సభలో తెలిపారు. సర్పంచ్ తునికి వేణు కమాన్ ఎదురుగా ఉన్న రోడ్డు వైపు మురికి కాలువ నిర్మాణ పనులు గజ్జె సురేష్ ఇంటి వద్ద 55 ఫీట్లలోపు ఎంత భాగమైతే ముందుకు జరిగి నిర్మించారో అంత భాగాన్ని కూల్చారు. అధికార పార్టీ నాయకులు అడ్డుకున్న ప్రతిపక్ష పార్టీ నాయకుడైన గ్రామాభివృద్ధికి సహకరించాలనే ఉద్దేశ్యం తో తన ఇంటి నుంచి మురికి కాలువ పనులను చేపట్టడం పట్ల స్థానికులు, గ్రామస్తులు గజ్జె సురేష్‌ను అభినందించారు. మురికి కాలువ నిర్మాణ పనులలో భాగంగా 55 ఫీట్ల లోపు నిర్మాణ పనులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 55 ఫీట్ల లోపు ఎవరు ఇంటి నిర్మాణం చేపట్టినా ఆ ఇంటి యజమానులు సొంతంగా కూల్చి వేసుకోవాలని, లేనిచో రెండు రోజుల సమయం ఇచ్చి ఎంత వరకు ముందుకు జరిగి నిర్మించారో అంత భాగాన్ని జేసీబీ సహాయంతో కూల్చివేసి మురికి కాలువ నిర్మాణ పనులు చేపడతామని సర్పంచ్ తునికి వేణు తెలిపారు. మురికి కాలువల నిర్మాణానికి ఇల్లు నష్టం జరుగుతున్నా.. ఇంటి యజమానులు సహకరించాలని గ్రామ పంచాయతీ పాలకవర్గం కోరింది.



కొనసాగుతున్న కూల్చివేత పనులు

సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి



వినతినిస్తున్న నాయకులు

నవతెలంగాణ-బోధన్

గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ బంజారా విద్యార్థి సంఘం బోధన్ డివిజన్ నాయకులు బోధన్ ఆర్డీఓ రాజేశ్వర్‌కు గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు జాదవ్ ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 15వ తేదీన జరిగే సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజనులు ఎంతో ఘనంగా ఆరాధించే సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి నాడు ఉద్యోగులకు, విద్యార్థులకు సెలవు లేకపోవడంతో జయంతి కార్యక్రమంలో పాల్గొనలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే జయంతి ఉత్సవాలకు బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే సేవాలాల్ మహారాజ్ ఆలయంలో పనిచేసే పూజారులకు దూప దీప నైవేద్యం కింద ప్రభుత్వం వేతనాలు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు శ్రీనివాస్, విష్ణు, రవి సాయిబాబు, శ్రీనివాస్, శివ, వినోద్, రాము, రవీందర్, రాజు, ప్రేమ్‌సింగ్, సుధాకర్, భరత్ పాల్గొన్నారు.

సమాజ సేవలో భాగస్వామ్యం కావడం అభినందనీయం

- కలెక్టర్ జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డిటౌన్

సమాజ సేవలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని పీఆర్‌టీయూ భవనంలో పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని సూచించారు. అన్ని దానాల కన్న రక్తదానం మహెూన్నతమైనదని తెలిపారు. సాముల యాదగిరి జన్మదినాన్ని పురస్కరించుకొని 52వ పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారని చెప్పారు. పీఆర్‌టీయూ, రెడ్‌క్రాస్ సొసైటీ సమన్వయంతో పనిచేసి ప్రతి ఏటా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి మాట్లాడారు. జిల్లాలో 50 మంది ఉపాధ్యాయులకు రెడ్ క్రాస్ జీవిత సభ్యత్వం ఇప్పిస్తామన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ సజావుగా సాగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మున్సిపల్ పరిధిలోని 13 గ్రామాల ఉపాధ్యాయులకు హెచ్‌ఆర్‌ఏ ఇప్పించడంలో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రాజన్న మాట్లాడారు. 8,9,10 తరగతుల విద్యార్థులకు జూనియర్ రెడ్ క్రాస్ సభ్యత్వం ఇప్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రక్తదానం చేశారు. సమావేశంలో పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కుశాల్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి రఘు కుమార్, ప్రతినిధులు రమేష్ రెడ్డి, జమీల్ అహ్మద్, శ్రీనివాస్ రెడ్డి, గోవర్ధన్, పోచయ్య, గాదరి రాజిరెడ్డి, ఈశ్వర్ కుమార్, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ విజయలక్ష్మి, వైద్యుడు శ్రీనివాస్, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్

ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో పింక్‌డే



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని గాంధీనగర్ శివారులోని ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్లో గురువారం పింక్ డే నిర్వహించుకున్నారు విద్యార్థులు పింకురంగు దుస్తులు ధరించి తమకు ఇష్టమైన రంగు గులాబీ అని, పేపర్ల సహాయంతో అనేక రకాల చిత్రాలను, క్రాఫ్టులను తయారు చేసి వాటికి పింకురంగులను అద్ది అందంగా తీర్చిదిద్దారు. కార్యక్రమంలో పాఠశాల పరిపాలన అధికారి పద్మ ఉపాధ్యాయులు కృష్ణవేణి, నిఖిల, నర్మదా, లావణ్య శ్రీనిక, రోజా, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

జాతీయ బీసీ కమిషన్ ఛైర్మన్‌కు వినతి



నవతెలంగాణ-నవీపేట్

తెలంగాణలోని సంచార కులాలను జాతీయ ఓబీసీ జాబితాలో చేర్చాలని రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో జాతీయ ఓబీసీ కమిషన్ ఛైర్మన్ హంసరాజ్ అహీర్‌కు న్యూఢిల్లీలో గురువారం కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా తెలంగాణలో కొత్తగా గుర్తించిన బీసీ కులాలు ఓబీసీ జాబితాలో లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వ విద్య, ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని వెంటనే ఆ కులాలను ఓబీసీ జాబితాలో చేర్చాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ఆలే భాస్కర్, పిల్లి సంజయ్ కిరణ్, మోహన్ చవాన్ తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ 120 గజాల ఇంటి స్థలం ఇవ్వాలి

- నిర్మాణానికి రూ.5 లక్షలు అందించాలి
- ప్రజా సంఘాల ఐక్య పోరాట వేదిక నాయకుల డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్/నవీపేట్

అర్హులైన పేదలందరికీ 120 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రజాసంఘాల ఐక్య పోరాట వేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో ఇందిరాపార్క్ వద్ద జరుగుతున్న మహాధర్నాలో నిజామాబాద్ జిల్లా నుండి వందలాదిమంది తరలివెళ్లారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర నాయకులు వీరయ్య సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి ఎస్వీ రమ, జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధనకు

తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కమిటి పిలుపుమేరకు నిజామాబాద్ జిల్లా నుండి పేదలు తరలివచ్చారన్నారు. నిజామాబాద్‌జిల్లాలో డబుల్ బెడ్ రూములు కట్టినా ఎవరికీ ఇండ్లు ఇవ్వలేదని, గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వలేదని అన్నారు. ఖాళీ స్థలం ఉన్నప్పటికీ పేదలకు ఇవ్వకుండా కబ్జాలు చేసిన వారికి మాత్రం అందిస్తుందని తెలిపారు. అర్హులైన పేదలు 100 గజాల స్థలం అడిగితే వాళ్లని అరెస్టులు చేసి జైలు పాలు చేస్తుందన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఖాళీ ఉన్న స్థలాలలో పేద ప్రజలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఖాళీ స్థలంలో గుడిసెలు వేస్తామని హెచ్చరించారు. పూర్తిచేసిన డబుల్ బెడరూం ఇండ్లను వెంటనే పేదలకు కేటాయించాలని, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూమ్ ఇండ్లను కూడా పూర్తిచేసి అర్హులకు కేటాయించాలని అన్నారు. సొంత స్థలాలు ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం డబ్బులు ఇస్తామని ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. సొంత స్థలం ఉన్న వారికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, స్థలమే లేని పేదలకు 120 గజాల స్థలం కేటాయించాలన్నారు.

అనుమతి ఇచ్చి అరెస్టులు చేయడం సిగ్గుచేటు
సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల గోవర్ధన్

అర్హులైన ప్రజలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఇంటి స్థలం ఉన్న వారికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహించుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చి హైదారబాద్ వెళ్తున్న ప్రజా సంఘాల నాయకులను అర్థరాత్రి ఇండ్లలోకి వచ్చి అక్రమంగా అరెస్టు చేసి ప్రభుత్వం తమ ద్వంద నీతిని ప్రదర్శిస్తుందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల గోవర్ధన్ విమర్శించారు. మల్యాల గోవర్ధన్‌ను అరెస్టు చేసి ఆరవ టౌన్ పోలీస్ స్టేషన్లో ఉంచారు. నిర్బంధాలను ఎదుర్కొని నిజామాబాద్ నగరం నుండి ప్రజలు హైదరాబాద్ చేరుకున్నారన్నారు. ఇళ్ల స్థలాలు పంపిణీ చేయకపోతే ప్రజలే భూ పోరాటాలకు సిద్ధం అవుతారని, అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుంది అన్నారు.



ధర్నాలో రాష్ట్ర, జిల్లా నాయకులు



కంఠేశ్వర్: నిజామాబాద్‌నుండి తరలివెళ్తున్న పేదలు

మహా ధర్నాకు తరలిన పేదలు

నవీపేట్: ప్రజాసంఘాల ఐక్య పోరాట వేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే మహా ధర్నాకు మండల కేంద్రం నుండి పేదలు గురువారం బయలుదేరి వెళ్లారు. సందర్భంగా బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు నాయక్ వాడి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చి ఎనిమిదేళ్ళు గడుస్తున్నా ఇప్పటికీ ఇండ్లు లేక నిరుపేదలు అష్ట కష్టాలు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు రమాదేవి, సావిత్రి, వసంత్, సాయన్న, అష్రాఫ్, షమీం తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

- సెర్ఫ్ ఉద్యోగులకు పే స్కేలు ప్రకటించినందుకు హర్షం



పాలాభిషేకం చేస్తున్న సెర్ఫ్‌ఉద్యోగులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

అసెంబ్లీలో సెర్ఫ్ ఉద్యోగులకు పే స్కేల్ ప్రకటన చేసినందుకు కలెక్టరేట్లో కేసీఆర్ చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేసినట్టు జక్రాన్‌పల్లి ఏపీఎం, ఏపీఎంల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, జక్రాన్‌పల్లి కమ్యూనిటీ కోఆర్డినేటర్ జిల్లా కమ్యూనిటీ కోఆర్డినేటర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రవి తెలిపారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆలుక కిషన్ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి చందర్ నాయక్, ఏపిడి మధుసూదన్, డీపీఎంలు, ఏపీయంలు, సీసీలు, ఎమ్మెస్సీసీలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న పార్టీ మండలాధ్యక్షులు

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు గురువారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. మండల కేంద్రంతో వెంచిర్యాల, రెంజర్ల గ్రామాలకు చెందిన తొమ్మిది మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి ఆర్థిక సహాయనిధి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు పెంటు గంగాధర్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జోషి ఉమ శంకర్, రెంజర్ల, వెంచిర్యాల గ్రామాల సర్పంచులు ఆకుల రాజేశ్వర్, మట్ట సందీప్, నల్లూర్ ఎంపీటీసీ సభ్యులు సత్యనారాయణ, ఉప సర్పంచ్ స్రవంతి నవీన్, యువజన సంఘం నాయకులు విఘ్నేష్ గౌడ్, పార్టీ నాయకులు చిన్న బాల్ రాజ్, జక్కుల శ్రీనివాస్, గద్దల సాయిలు, గాండ్ల నర్సయ్య, బేల్దారి ముత్తెన్న తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలకు ఆర్థిక భరోసా సుకన్య సమృద్ధి యోజన

నవతెలంగాణ-సిరికొండ

ఆడపిల్లలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజన పథకంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పరిధిలోని బాలికలను పథకంలో చేర్చడానికి, జాతీయ ఉత్సవాలలో భాగంగా సుకన్య ఖాతా మహోత్సవాలు గురువారంనుండి రెండురోజులపాటు నిర్వహిస్తున్నట్టు సీనియర్ సూపరింటెండెంట్ పోస్ట్ ఆఫీస్ నిజామాబాద్ డివిజన్ జి ఉమామహేశ్వర్ తెలిపారు. నిజామాబాద్ డివిజన్లోని 1020 మంది తపాల సిబ్బంది ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో గడప గడపకు ప్రచార కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. 3 హెడ్ పోస్ట్ ఆఫీసులలో, 60 సబ్ పోస్ట్ ఆఫీస్ లలో, 415 బ్రాంచి పోస్ట్ ఆఫీస్‌లలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఒక కుటుంబంలో గరిష్టంగా పదేళ్ల వయసులోపు ఇద్దరు అమ్మాయిలకు మాత్రమే ఈ ఖాతా తెరవచ్చని, కనిష్టంగా 250 రూపాయలతో ఖాతా ప్రారంభించవచ్చని, ఒక ఆర్థిక సంవత్సరంలో ఒక్కో ఖాతాలు 250 రూపాయల నుండి లక్ష 50వేల రూపాయల వరకు జమ చేయవచ్చని తెలిపారు. ఈ ఖాతాలో తాము జమ చేసిన డబ్బులకు 7.4శాతం వడ్డీ లభిస్తుందని తెలిపారు. కావున ఆడపిల్లలు గల తల్లిదండ్రులు తప్పక సుకన్య సమృద్ధి యోజన పథకంలో చేర్పించాలని ఆయన కోరారు.

నల్ల బ్యాడ్జీలతో వ్యాయామ ఉపాధ్యాయుల నిరసన

నవతెలంగాణ-ఆర్మూర్

ఇతర అన్ని సబ్జెక్టు ల మాదిరిగానే సమాన స్థాయి లో వ్యాయామ ఉపాధ్యాయుల పోస్ట్ లను ఎస్ఏపీఈలుగా అప్ గ్రేడ్ చేయాలని విజ్ఞప్తి చేస్తూ పట్టణంలో గురువారం వ్యాయామ ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వ్యాయమా ఉపాధ్యాయ సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు మోహన్ దాస్ మాట్లాడుతూ...పది సంవత్సరాల క్రితం అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి కొన్ని వ్యాయమా ఉపాధ్యాయుల పోస్ట్ లను అప్ గ్రేడ్ చేస్తూ ఫైల్‌పై సంతకం చేశారన్నారు. ఇంకా కొన్ని పోస్ట్ లను పెంచుతూ అప్ గ్రేడ్ చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్న క్రమంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హైద్రాబాద్ లో జరిగిన తెలుగు మహాసభ లో రాష్ట్రం లోని అన్ని పాఠశాలలో పండిత, వ్యాయమా ఉపాధ్యాయుల పోస్ట్ లను అప్ గ్రేడ్ చేస్తామని హామీఇచ్చారన్నారు. కానీ ఇంతవరకు అప్ గ్రేడ్‌కు నోచుకోలేదని, వార్తలకే పరిమితం అవుతుందని తెలిపారు. మళ్ళీ రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఏం ఎల్ సి ఎన్నికల సందర్భంలో కాటిపెల్లి జనార్ధన్ ప్రయత్నం చేసి జీవో తీసుకువచ్చారన్నారు. కానీ కోర్టు అంతారాయంతో మళ్ళీ సమస్య ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి ఇప్పుడైనా ప్రమోషన్ లతో పాటు తమ పోస్టులు అప్ గ్రేడ్ చేయాలని కోరారు. నిరసనలో రాం మందిర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చలం, వ్యాయామా ఉపాధ్యాయ సంఘ నాయకులు సంకెపల్లి గంగాధర్, మంచిర్యాల సురేష్ కుమార్, పింజా సురేందర్, మునిరాజ్, నాగశయన్, రాజేష్, దేవాసుకన్య, సునీత, సురేష్, చిన్నయ్య, గంగాధర్, సంతోష్ పాల్గొన్నారు.



నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న వ్యాయామ ఉపాధ్యాయులు

ప్రాణాలను పణంగా పెట్టి సేవచేశాం.. మమ్మల్ని గుర్తించండి

నవతెలంగాణ-సిరికొండ

కోవిడ్ మహమ్మారి ప్రబలిన సమయంలో మా ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవ చేశామని,ఈ రోజు మమ్మల్ని కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గుర్తించకుండా, అవుట్సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించి తీరని అన్యాయం చేస్తున్నారని ఆవేదనతో గురువారం ఏఎన్ ఎమ్ లు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం రెండోతరగతి ఏఎన్ఎంల మండల అధ్యక్షులు స్వరూప మాట్లాడుతూ... 18 సంవత్సరాల నుండి సిరికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలుగా విధులు నిర్వహిస్తున్నామని అన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేస్తామని ప్రకటించి ఇప్పుడు తమను అవుట్సోర్సింగ్ ఉద్యోగులుగా చిత్రీకరించి తొలగించే ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం జరుగుతున్న సమయంలో ముందస్తుగా హౌస్ అరెస్టు చేయడం సిగ్గుచేటని అన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు స్వప్న, జమున, రాజమణి, కే స్వప్న, వనజ, వనిత, కమల, జ్యోతి, చంద్రకళ, జ్యోతి, నాగమణి, గంగామణి, ఝాన్సీ పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న రెండో ఏఎన్ఎంలు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-ఏర్గట్ల

అనారోగ్య కారణాలతో చికిత్స చేయించుకున్న దోంచంద, తాళ్ళ రాంపూర్, గుమ్మిర్యాల్, తొర్తి గ్రామాలకు వచ్చిన 2,33,500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పూర్ణానందం, ఎంపీపీ ఉపేంధర్ రెడ్డి, జడ్పీటీసీ గుల్లె రాజేశ్వర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం కేసీఆర్,మంత్రి ప్రశాంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్లు పత్తిరెడ్డి ప్రకాష్, గద్దె రాధ గంగారాం, ఏర్గట్ల, తాళ్ళ రాంపూర్ పీఏసీఎస్ అధ్యక్షులు బర్మ చిన్న నర్సయ్య పెద్ద కాపుల శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బద్దం శ్రీనివాస్ రెడ్డి, ఓర్సు రాములు, జైనోద్దీన్, కూశ లింబాద్రి, దేవుడు నర్సయ్య పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, పార్టీ మండలాధ్యక్షులు

సహస్ర అర్జున శక్తి మాసపత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణానికి చెందిన క్షత్రియ ప్రాంతీయ సమాజ్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి శ్రీనివాస్ ఖాందేష్, మహిళా న్యాయవాది సంగీతా ఖాందేష్‌ల ఆధ్వర్యంలో "సహస్రార్జున శక్తి" మాస పత్రికను సికింద్రాబాద్ లోని క్షత్రియ సమాజ్ కార్యాలయంలో గురువారం క్షత్రియ ప్రాంతీయ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశ్వనాథ్ రవీందర్, అఖిలభారత క్షత్రియ సమాజ్ ఉపాధ్యక్షులు విశ్వనాథ్ బాలకిషన్ అవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథి విశ్వనాథ్ రవీందర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సమాజ్ సభ్యులు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, క్షత్రియ కులస్తుల సమస్యలు, సేకరించిన వార్తలు అందరికి చేరేలా ఈ పత్రికను రూపొందించిన ఖాందేష్ దంపతులకు అభినందించారు. విశిష్ట అతిథి విశ్వనాథ్ బాలకిషన్ మాట్లాడుతూ సహస్రార్జున శక్తి మాస పత్రిక ప్రచురణకు కృషి చేస్తున్న ఖాందేష్ దంపతులకు, సబ్ ఎడిటర్లు సాత్ పూతే శ్రీనివాస్, బచ్చేవాల్ శ్రీనివాస్ లకు అభినందించారు. కార్యక్రమంలో క్షత్రియ ప్రాంతీయ సమాజ్ ప్రధాన కార్యదర్శి విష్ణు, కోశాధికారి దినేష్ వైద్య, కార్యనిర్వహణ కార్యదర్శి ఖాందేష్ శ్రీనివాస్, కార్యదర్శి రామ్ కిషన్ రావు, గోరఖ్ శివ కుమార్, క్షత్రియ ప్రాంతీయ సమాజ్ యువ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు శివ పండిత్, కార్యదర్శి శ్రవణ్, మున్సిపల్ కౌన్సిలర్లు బాదాం రాజ్ కుమార్, సంగీతా ఖాందేష్, ఆర్మూర్ పట్టు చేనేత సహకార సంఘం ఛైర్మన్ పవార్ మోహన్, ఆర్మూర్ క్షత్రియ సమాజ్ ఉపాధ్యక్షులు జెస్సు ఆనంద్, మాజీ అధ్యక్షులు పడాల్ గణేష్, సర్వ సమాజ్ కార్యదర్శి కర్తన్ మధు సుదన్, సభ్యులు, మహిళా మండలి సభ్యులు, యువజన సభ్యులు పాల్గొన్నారు.



మాసపత్రికను ఆవిష్కరిస్తున్న సంఘం రాష్ట్ర నాయకులు, తదితరులు

వెబ్‌సైట్‌లో వాహనాల వివరాలు : సీపీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పోలీసుల ఆధీనంలో ఉన్న వాహనాల వివరాలను వెబ్‌సైట్లో అందుబాటులో ఉంచామని నిజామాబాద్ ప్రజలకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ నాగరాజు వెల్లడించారు. డ్రంకెన్ డ్రైవ్లో పట్టుబడిన వివిధ ప్రాంతాల్లో వదిలివెళ్లిన, ఇతర నేరాల్లో వాహనాలతో పట్టుబడి వాహనాలను వేలం వేసేందుకు నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పోలీసులు నిర్ణయించారు. సిటీ పోలీస్ యాక్ట్ ప్రకారం సదరు వాహనాలను ఆరు నెలల అనంతరం వేలం వేయనున్నారు. ఈ మేరకు నిజామాబాద్ పోలీస్ కమీషనరేటుకు చెందిన ట్విట్టర్, ఫేస్ బుక్ లో గురువారం వివరాలను పొందుపరిచామని వివరించారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న 226 వివిధ రకాల వాహనాలు కమిషనరేటులోని పోలీస్ లైన్లో ఉన్నాయని, సంబంధిత వాహనాల యాజమానులు సదరు వాహనాలకు సంబంధించిన సరైన ధృవపత్రాలను తీసుకువచ్చి నిజామాబాద్ రిజర్వు విభాగం (అడ్మిన్) పోలీస్ అధికారి ని కలిసి చూపించినట్లయితే వాటిని పరిశీలించిన పిదప ఇవ్వనున్నట్టు తెలిపారు. ఇతర వివరాల కోసం అనిల్ కుమార్, రిజర్వు విభాగం (అడ్మిన్) అధికారి, సెల్ నెంబర్-87126-59701 సంప్రదించాలని పేర్కొన్నారు. నిజామాబాద్ పోలీసులు గతంలోనే ఇలాంటి వాహనాలకు వేలం నిర్వహించిన విషయం విదితమే అని తెలిపారు.

నాగాపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నిక

నవతెలంగాణ కమ్మర్‌పల్లి

మడలంలోని నాగాపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అభివృద్ధి కమిటీ నూతన అధ్యక్షులుగా బసకొండ మహేష్, ఉపాధ్యక్షులుగా సిహెచ్. దేవదాస్, కోశాధికారిగా కౌడా ప్రవీణ్, సలహాదారులుగా బొడ్డు శివానంద్, ఆర్. గంగాధర్, సభ్యులుగా కె. సంజీవ్, జి. గోవర్ధన్, చందు, వెంకటేష్, చిన్న రాజాం, శ్రీకాంత్, రంజిత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు, కార్య వర్గ సభ్యులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తమ వంతుగా పాటు పడతామన్నారు. వారికి స్థానిక నాయకులు అభినందనలు తెలిపారు.

ప్రమాదస్థలం వద్ద సూచికలు ఏర్పాటు

- ఎస్ఐ వంశీకృష్ణ రెడ్డి



రోడ్డుపై ఏర్పాలుచేసిన సూచికలు

నవతెలంగాణ-ధర్పల్లి

తరుచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్న మండల కేంద్రానికి సమీపంలోని ప్రమాదకర ములామలుపు వద్ద సీపీ నాగరాజు చర్యలకు పూనుకున్నారు. స్వయంగా ఆయన సందర్శించి గ్రామస్థులు, గ్రామాభివృద్ధి కమిటీల సహకారంతో ప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా గురువారం ఎస్ఐ వంశీ కృష్ణ రెడ్డి మూల మలుపు ప్రయాణికులకు ఏర్పడే విధంగా బుల్లర్డ్సని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి వేళ ములమలుపును ప్రయాణికులకు ఏర్పడే విధంగా సూచికలు ఏర్పాటు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలకేంద్రంలోని నిజామాబాద్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ కమ్మర్‌పల్లి బ్రాంచ్ లో గురువారం ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. నాబార్డ్ వారి సౌజన్యంతో కో-ఆపరేటివ్ బ్యాంకు అధ్వర్యంలో నూక్కడ్ నాటక్ కళా జాత బృందంతో ఆర్థిక అక్షరాస్యత గురించి ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో బ్యాంకు మేనేజర్ అజయ్ ఖాతాదారులకు ఆన్ లైన్ లో లావాదేవీలు నిర్వహించే సమయంలో జరిగే మోసాల పై వివరించారు. ఆన్‌లైన్ మోసాలకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. బ్యాంక్ ద్వారా అందించే సేవల గురించి వివరించారు. కో-ఆపరేటివ్ బ్యాంక్ స్థాపించి 100 సంవత్సారాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రవేశపెట్టిన సహస్ర డిపాజిట్ పథకం, దీని ద్వారా కలిగే ప్రయోజనాలను తెలిపారు. కార్యక్రమంలో కమ్మర్ పల్లి బ్యాంక్ బ్రాంచ్ సిబ్బంది అరుణ్, మనీషా, ఐశ్వర్య ఎఫ్ఎల్ సి దత్త్రాద్రి, గంగాధర్, బ్యాంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అనుమానంతో హత్య

- గొంతునులిమి భార్యను కడతేర్చిన భర్త

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

అనుమానంలో కట్టుకున్న భార్యనే కడతేర్చాడు ఓ భర్త. ఈఘటన నిజామాబాద్‌రూరల్ మండలంలోని ఖానాపూర్‌లో చోటుచేసుకుంది. ఎస్ఐ లింబాద్రి వివరాల ప్రకారం.. మారుతి కుటుంబం మహారాష్ట్రనుంచి 20ఏండ్ల కింద వచ్చి ఖానాపూర్ గ్రామంలోని భాగ్యనగర్‌లో స్థిరపడ్డారు. వీరు కూలిపనులు చేసుకుంటారు. వీరికి ముగ్గురు కూతుళ్ల ఉన్నారు. పెద్దకుమార్తె వివాహం అయింది. మారుతికి భార్య సవిత(38)పై కొంతకాలంగా అనుమానం మొదలైంది. దీంతో గురువారం ఇంట్లో పిల్లలు లేని సమయంలో సవిత గొంతు నులిమి హత్యచేశాడు. అనంరతం స్వయంగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. మృతురాలి తండ్రి లక్ష్మణ్ బాబురావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ఘటనా స్థలానికి సీఐ జి నరేష్ , ఎస్ఐ లింబాద్రి సిబ్బంది వెళ్లి పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లాకేంద్ర ఆస్పత్రికి తరలించారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

చికెన్‌ఫాక్స్‌తో విద్యార్థులకు ఇబ్బందులు

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని చిన్నగుల్లా గ్రామంలో పలువురు విద్యార్థులు చికెన్ ఫాక్స్‌తో బాధపడుతున్నారు. స్థానిక ఎంపీపీఎస్ పాఠశాలలో చదువుతున్న పలువురికి చికెన్ ఫాక్స్ సోకడంతో వారికి కూడా సెలవులు ఇచ్చారు. అదే విధంగా పడంపల్లిలో పలువురు వైరల్ ఫీవర్‌తో పిల్లలు ఇబ్బందులు పడుతు స్థానిక ప్రయివేట్ ఆర్ఎంపీల వద్దకు చికిత్స కోసం వెళ్తున్నారు. ఇదిలా ఉండగా.. స్థానిక ఆసుపత్రి వైద్యులు పరిశీలించి సరైన చికిత్స అందించాలని ప్రజలు కోరుతున్నారు.



వ్యవసాయ శాఖ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-రాజంపేట్

మండల కేంద్రంలోని రైతు వేదికలలో వ్యవసాయ శాఖ క్యాలెండర్‌ను రైతుబంధు మండలాధ్యక్షులు జూకంటి మోహన్‌రెడ్డి గురువారం ఆవిష్కరించారు. అనంతరం ఏవో జోష్న ప్రియదర్శిని మాట్లాడుతూ.. వరిలో తీసుకోవాల్సిన సస్య సంరక్షణ చర్యలపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో రైతుబంధు జిల్లా సభ్యులు బాల్‌రెడ్డి, వివిధ గ్రామాల రైతుబంధు అధ్యక్షులు నోముల భాస్కర్‌రెడ్డి, శ్రీరామ్ సురేష్, సాగర్, కృష్ణారెడ్డి, కామ్‌శెట్టి భాస్కర్, రైతు బంధు మండల సభ్యులు నేరడి శంకర్, కోఆప్షన్ మెంబర్ హైమద్ అలీ, బీఆర్ఎస్ రాజంపేట్ అధ్యక్షులు చింతల పెద్ద స్వామి, నాయకులు ఆముద నాగరాజు, దుబ్బని శ్రీకాంత్, రైతుబంధు సభ్యురాలు చింతల సునీత శ్రీనివాస్, ఏఈఓలు శ్రీకాంత్, శిల్ప, మౌనిక, మనుష్య తదితరులు పాల్గొన్నారు.

మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-బిచ్కుంద

పెండ్లి అయి 15 సంవత్సరాలు అవుతున్నా సంతానం కాకపోవడంతో మనస్థాపానికి గురైన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన బిచ్కుంద మండలంలోని పుల్కల్ గ్రామంలో జరిగింది. పుల్కల్ గ్రామానికి చెందిన పబ్బతి సాయిలు (38) గత కొంతకాలంగా భార్యతో కలిసి హైదరాబాద్‌లో పనిచేస్తూ జీవిస్తున్నారు. వీరి పెండ్లి జరిగి 15 సంవత్సరాలు కావస్తున్నా పిల్లలు కలగడం లేదంటూ తరచూ భార్యాభర్తలు గొడవ పడుతుండేవారు. బుధవారం పుల్కల్ గ్రామంలో భార్య శోభతో గొడవపడి తన ఇంటి వెనకాల ఉన్న బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తల్లి సత్యవ్వ ఫిర్యాదు మేరకు కోడలు శోభపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు శ్రీధర్‌రెడ్డి తెలిపారు.

బోరు మోటర్ ప్రారంభం

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలో గల మోడల్ స్కూల్లో పిల్లల తాగునీటి తిప్పిదం కోసం నూతన బోరు మోటర్‌ను ఏర్పాటు చేయాలని స్కూల్ ఎస్ఎంసీ చైర్మన్ దివిటి కిష్టయ్య, జెడ్పీటీసీ ఉమ్మన్నగారి మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే జిల్లా పరిషత్ నిధులతో మోడల్ స్కూల్లో నూతన బోర్డర్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ.. పాఠశాలలోని ప్రతి విద్యార్థి బాగా కష్టపడి చదివి ప్రథమ స్థానంలో ఉత్తీర్ణులై పాఠశాలను జిల్లాలో ప్రథమ స్థానంలో ఉంచాలన్నారు. పాఠశాలలో ఇంకా ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దివిటి రాజదాస్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత, ఎస్ఎంసీ చైర్మన్ దివిటీ కిష్టయ్య, నాయకులు కిరణ్ కుమార్, సంతోష్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, ఆప్షన్ సభ్యులు షాహిద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలోని పీఏసీఎస్ కాంప్లెక్స్ భవనంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ ఫతియొద్దిన్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఫతియొద్దీన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మెన్ సంపత్‌గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింలు, అట్టెం శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ రాజు, ఎంపీటీసీ దేవేందర్, మాజీ ఎంపీటీసీ ఎదుల్, మహిపాల్‌రెడ్డి, బాలయ్య, పరందాములు, రఫీ, విష్ణు, సందీప్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్‌ను సన్మానించిన కలెక్టర్

నవతెలంగాణ-పిట్లం

జిల్లా కేంద్రంలోని పీఆర్‌టీయూ భవనంలో నిర్వహించిన పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో మండలానికి చెందిన రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ టీచర్ దయానంద్‌ను కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఘనంగా సన్మానించారు. గురువారం పీఆర్టీయూ సంఘం ఆవిర్భవించి 51 వసంతాలు పూర్తి చేసుకుని 52వ వసంతంలోకి అడుగిడుతున్న తరుణంలో మండల కేంద్రం నుంచి భారీ సంఖ్యలో ఉపాధ్యాయులు తరలి వెళ్లి రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత మాట్లాడుతూ.. అత్యవసర సమయంలో ప్రాణాపాయ స్థితిలో సమాజానికి తనదైన శైలిలో రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న వారిలో పీఆర్‌టీయూ శాఖ ముందుండి కృషి చేశామని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు నారాయణ, బన్సీలాల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్యరావు, సుదర్శన్‌రెడ్డి, జిల్లా నాయకులు దామోదర్‌రెడ్డి, కుషాల్ తదితరులు పాల్గొన్నారు.

గుల్లా తాండా జీపీలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని గుల్లా తాండాలో కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక సర్పంచ్ జాదవ్ అనుషాబాయి ప్రారంభించారని పర్యవేక్షక వైద్యుడు విక్రమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిల్, గ్రామపెద్దలు, ఏఎన్ఎం సవిత, అంగన్‌వాడీ టీచర్ జయమాల, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

అవయవదానం చేసిన వారి కుటుంబానికి సన్మానం

నవతెలంగాణ-తాడ్వాయి

గత నాలుగు రోజుల క్రితం బ్రెయిన్‌డెడ్‌తో మరణించిన తాటిపాముల ఉమా శంకర్‌గౌడ్ అవయవాలు దానం చేసిన వారి కుటుంబ సభ్యులు భార్య సంగీత, తండ్రి శంకర్‌గౌడ్‌ను సన్మానించి వారికి వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో ఎర్రపహడ్ గ్రామ ప్రజాప్రతినిధులు డీసీఎంఎస్ డైరెక్టర్ కపిల్‌రెడ్డి, ఎంపీటీసీ జలంధర్‌రెడ్డి, ఉపసర్పంచ్ బాలాజీ, మెట్టు రవీందర్, విట్టల్‌రెడ్డి, రాజాగౌడ్, యాదాగౌడ్, గణేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరిస్తున్న జీపీ సిబ్బంది

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణ కేంద్రంలో గిద్ద హరిజనవాడ రహదారి నుంచి గ్రామపంచాయతీ వరకు మంచి నీటి సమస్య ఉన్న విషయం తెలుసుకున్న సర్పంచ్ తునికి వేణు, కార్యదర్శి సదాశివ్ నీటి సమస్యను పరిష్కరించడానికి ఎక్కడ సమస్య ఉందో తెలుసుకొని మరమ్మతులు చేపట్టాలని జీపీ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. గురువారం గ్రామపంచాయతీ సిబ్బంది మంచినీటి ట్యాంకు నుంచి వచ్చే పైపులైన్ వాటర్ వాల్ వద్ద మరమ్మతులు చేపడుతున్నారు. సమస్యను గుర్తించి నీటి సరఫరా చేస్తామని, దీనికి కాలనీవాసులు గ్రామపంచాయతీకి సహకరించాలని సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి కోరారు. నీటి సమస్య పరిష్కారమయ్యేవరకూ వాటర్ ట్యాంకర్ ద్వారా సరఫరా చేస్తామని సూచించారు. గ్రామపంచాయతీ సిబ్బంది శ్యామ్, జావిద్ తదితరులు మరమ్మతుల పనులు చేపడుతున్నారు.

కేవైసీఎస్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-రాజంపేట్

మండలంలోని పొందుర్తి గ్రామంలో కామారెడ్డి జిల్లా కేవైసీఎస్ క్యాలెండర్‌ను జిల్లా కోశాధికారి చిన్న ర్యావ శ్రీకాంత్ గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కురుమ జిల్లా సలహాదారులు గర్గుల బాబు, ఎంపీటీసీ బాల్ రాజుగౌడ్, సర్పంచ్ పని గంగాకిషన్, కురుమ సంఘం పెద్దలు ర్యావ బాల్ లింగం, ర్యావ సురేష్, స్వామి, నవీన్, శంకర్, ఎల్లయ్య, మల్లమ్మ, బయ్యన్న సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆరేపల్లి తండా పాఠశాల విద్యార్థుల విహారయాత్ర

నవతెలంగాణ-రాజంపేట్

మండలంలోని ఆరెపల్లి తాండ గ్రామానికి చెందిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురువారం శ్రీ శ్రీ శ్రీ కైలాస కోటగిరి స్వామి దేవస్థానానికి విహార యాత్రగా బయలుదేరారు. అక్కడ సామూహిక పూజలు నిర్వహించి సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో పిల్లలందరూ ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అయిత బాలాజీ, ఎస్ఎంసీ చైర్మన్ సభావత్ బిఖ్య, వార్డ్ మెంబర్లు లంబాడి రవీందర్, పీరియా నాయక్, నాయకులు దుల్యా, నాయక్, కేతావత్ రాంసింగ్ నాయక్, పండరి, దుర్గ గ్రామస్తులు పాల్గొన్నారు.

రక్తమోడిన రహదారులు

- రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి
- ఏడుగురికి గాయాలు
- వేర్వేరు చోట్ల ఘటనలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

ఉమ్మడి జిల్లాలోని పలు చోట్ల రహదారులు రక్తమోడాయి. బుధ, గురువారాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతిచెందగా.. ఏడుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటనలు వేర్వేరు చోట్ల చోటుచేసుకున్నాయి.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి..

ఎడవల్లి : రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధురాలు మృతిచెందింది. ఈ ఘటన గురువారం ఉదయం జరిగింది. ఎడపల్లి ఎస్ఐ పాండేరావు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని జానకంపేట్ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా గుర్తుతెలియని ఓ వృద్ధురాలు బిక్షాటన చేస్తూ జీవనం గడుపుతుండేది. కాగా గురువారం ఉదయం సుమారు 7 గంటల ప్రాంతంలో జానకంపేట్ గాంధీ చౌరస్తా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందింది. నవీపేట్ నుంచి నిజామాబాద్ వైపు వెళుతుండగా జానకంపేట్ మూలమలుపు వద్ద వృద్ధురాలు రోడ్డు దాటుతున్న సమయంలో లారీ డ్రైవర్ అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడపడంతో వృద్ధురాలు లారీ వెనక టైర్ కింద పడి మృతి చెందింది. కాగా జానకంపేట్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి



భిక్కనూర్ : గాయాలపాలైన పలువురు

పోలీస్‌స్టేషన్ తరలించారు. కాగా పోలీసులు లారీని సీజ్ చేశారు.

కంటైనర్ వాహనం ఢీకొని ఒకరు మృతి..

సదాశివనగర్ : మండలంలోని దగ్గి శివారులో జరిగిన కంటైనర్ ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీకొట్టిన ఘటనలో ఒకరు మృతి చెందగా.. ఇద్దరికి గాయాలైనట్టు సదాశివనగర్ ఎస్ఐ రాజేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఇందల్‌వాయి టోల్‌ప్లాజాకు పని నిమిత్తం ట్రాక్టరులో పని నిమిత్తం ధర్పల్లి కిషన్, బడావడ్ రవీందర్, గణపురం భూమయ్య వెళ్తున్నారు. కాగా కామారెడ్డి వైపు నుంచి నిజామాబాద్ వైపు వెళ్తున్న కంటైనర్ వాహనం ట్రాక్టరును ఢీకొట్టింది. కాగా ఈ ఘటనలో ముగ్గురు తీవ్ర గాయాలపాలయ్యారు. కాగా ధర్పల్లి కిషన్ నిజామాబాద్‌లోని ప్రభుత్వ దవాఖానాలో చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. కాగా మరో ఇద్దరు తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతున్నాడని పేర్కొన్నారు. కాగా మృతుడు ధర్పల్లి కిషన్ భార్య జయలక్ష్మి ఫిర్యాదు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బైకు ఢీకొని విద్యార్థికి గాయాలు..

రామారెడ్డి : బైకు ఢీ కొట్టిన ఘటనలో విద్యార్థి తలకు బలమైన గాయాలయ్యాయి. ఈ ఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగంపేట్ మండలంలోని కొండాపూర్ తాండకు చెందిన తాన్‌సింగ్ ఉప్పల్వాయి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. బుధవారం సాయంత్రం గురుకుల పాఠశాల ముందర బీటీ రోడ్డుపై నడుస్తుండగా, ఉప్పల్వాయి గ్రామానికి చెందిన ఓంకార్ లైటు లేకుండా, మద్యం మత్తులో ద్విచక్ర వాహ నంపై ఉప్పల్వాయి వైపు వస్తూ విద్యార్థికి బలంగా ఢీకొట్టడంతో తలకు తీవ్రంగా గాయం కావడంతో, చికిత్స నిమిత్తం కామారెడ్డి తరలించగా, మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి గాయాలు..

భిక్కనూర్ : ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలను ఢీకొని.. ముగ్గురికి గాయాలైన ఘటన మండలంలోని మల్లుపల్లి గ్రామ శివారులో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లుపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు ద్విచక్ర వాహనదారులు తల్లి పోచవ్వ, కొడుకు సాయిలు మల్లుపల్లి గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురుగా మల్లుపల్లి గ్రామం నుంచి ద్విచక్రవాహనంపై వస్తున్న లింగారెడ్డి ద్విచక్ర వాహనాలు ప్రమాదవశాత్తు ఢీకొనడంతో పోచవ్వ, సాయిలు తలకు తీవ్ర గాయాలయ్యాయి. లింగారెడ్డికి సైతం గాయాలయ్యాయి. 108లో అంబులెన్స్ సిబ్బంది యాదగిరి, కార్తిక్ ఘటన స్థలానికి చేరుకొని గాయాలైన వారిని చికిత్స నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

లారీని ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం..

మండలంలోని జంగంపల్లి గ్రామ శివారులో స్థానిక కృష్ణ మందిర్ సమీపంలో బుధవారం రాత్రి లారీని ద్విచక్ర వాహనం ప్రమాదవశాత్తు ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న జంగంపల్లి గ్రామానికి చెందిన సిద్దు అనే వ్యక్తికి తలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న హైవే అంబులెన్స్ ఘటన స్థలానికి చేరుకొని గాయాలైన వ్యక్తిని చికిత్స నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రిలించారు.

జాతరలో గొడవ.. యువకులకు తీవ్ర గాయాలు

నవతెలంగాణ-భిక్కనూర్

ఇద్దరు యువకుల మధ్య జరిగిన చిన్న గొడవ రెండు గ్రామాల యువకుల మధ్య గొడవకు దారితీసింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. భిక్కనూర్ పట్టణ కేంద్రంలో రేణుక మాత ఆలయ జాతర ఉత్సవాలలో వివిధ గ్రామాల నుంచి యువకులు తరలివచ్చారు. జాతరలో ఒక యువకుడి కాలుపై అటుగా వెళ్తున్న ద్విచక్ర వాహనం పొరపాటున టైరు ఎక్కడంతో ఇద్దరి మధ్య గొడవ చోటుచేసుకుంది. ఇది కాస్త రెండు గ్రామాల ర్యాగట్లపల్లి, భిక్కనూర్ గ్రామాల యువకుల మధ్య గొడవకు దారితీసింది. బ్రిడ్జి కింద మొదలైన గొడవ కమాన్ వరకు దారితీసి కమాన్ సమీపంలో మట్టి విగ్రహాలు అమ్ముకుంటున్న వారి వద్దకు చేరి మట్టి విగ్రహాలు పూర్తిగా ధ్వంసమై సుమారు రూ.20వేల విలువ గల విగ్రహాలు ధ్వంసమయ్యాయి. అసలు గొడవకు కారణమైన ఇద్దరు వ్యక్తులు అక్కడి నుంచి పారిపోయినా.. రెండు గ్రామాల యువకులు కట్టెలతో కొట్టుకోవడంతో ఇద్దరు వ్యక్తుల తలకు తీవ్ర గాయాలయ్యాయి.

స్థానికులు ఎంత ఆపినా గొడవ సద్దుమణకపోవడంతో జాతరలో మొదలైన గొడవ పోలీస్‌స్టేషన్ వరకు చేరింది. సుమారు అరగంట పాటు పోలీస్‌స్టేషన్‌లో యువకుల మధ్య వాగ్వాదం జరిగింది. కామారెడ్డి సమావేశానికి వెళ్లిన సీఐ తిరుపయ్య కామారెడ్డి నుంచి భిక్కనూర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని గొడవకు దారి తీసిన ఇద్దరు యువకులు పోలీస్‌స్టేషన్‌కు రావాలని యువకులను హెచ్చరించి గాయాలైన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వెళ్లాలని సూచించడంతో గొడవ సద్దుమణిగింది. పొట్టకూటి కోసం ఎక్కడి నుంచో వచ్చి జాతరలో బొమ్మల అమ్ముకుంటున్న వారి బొమ్మలు పగిలిపోవడంతో కన్నీరు మున్నీరయ్యారు. ఎలాగైనా బాధితులకు న్యాయం చేయాలని స్థానికులు కోరారు.

ఘనంగా పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-బోధన్

పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బోధన్ పట్టణంలోని పీఆర్టీయూ భవన్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ డివిజన్ ఇంచార్జి ఎంబెల్లి శంకర్ జెండాను ఎగురవేసి పీఆర్టీయూ కార్యకలాపాలను సాధించిన విజయాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పీఆర్టీయూ సంఘం స్థాపించి నేటికి 52 సంవత్సరాలు గడిచిందని, ఇప్పటి వరకు ఉపాధ్యాయ సమస్యలపై పోరాడి సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్టు తెలిపారు. ప్రాథమిక సభ్యులే సంఘం బోలోపేతానికి మూలమని, భవిష్యత్తులో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పీఆర్టీయూ సంఘం ద్వారానే సాధించబడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జన్మదినం జరుపుకుంటున్న పీఆర్‌టీయూ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు ఇల్తెపు శంకర్, సాలూరా, రుద్రూర్, పోతంగల్ అధ్యక్షులు ఖైరాస్, థామస్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్, బోధన్ రూరల్, అర్చన్, రుద్రూర్ ప్రధాన కార్యదర్శులు ధనరాజ్, గంగాధర్, సుధీర్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కృష్ణ, బసవరాజ్, రాములు, నాందేవ్, రవి జిల్లా బాధ్యులు లలిత, సాయిలు మండల బాధ్యులు అయూబ్, లక్ష్మణ్, ఉదయ్, అబ్బేందర్, నిజాముద్దీన్, శ్రీలక్ష్మి, హనుమండ్లు, శేఖర్, శంకర్, లచ్చయ్య ,మహమ్మద్ పాల్గొన్నారు.



వేడుకల్లో నాయకులు

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-విలేకరుల బృందం

పిట్లం : ఐకేపీ సిబ్బందికి పేస్కేల్ అమలు పరుస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంతో సీఎం చిత్రపటానికి ఐకేపీ భవనంలో గురువారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ శిరీష మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఇందిరా క్రాంతి పథకానికి నిధులు కేటాయిస్తూ, ఉద్యోగులందరికీ ఏప్రిల్ నెల నుంచి పేస్కేల్ అమలు పరుస్తామని ప్రకటించడం పట్ల సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శాంత, హన్మాండ్లు, ఉత్తమ్, అంజయ్య, ముత్యంరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర్ రావు చిత్ర పటానికి ఐకేపీ ఉద్యోగుల పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఏపీఎం రాజిరెడ్డి, సీసీలు గొర్రె రాములు అంజయ్య, అబ్బ లింగం తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్ : మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయ ఆవరణలో సెర్ప్ ఐకేపీ సిబ్బంది ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్, సీసీలు మెహర్, శ్రావణ్, గంగరాజు, రాజేశ్వర్, మన్సూర్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు షర్మిలతోనే సాధ్యం

- జమున రాథోడ్

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్

మాజీ సీఎం వైయస్సార్ చేపట్టిన సంక్షేమ పథకాలు వైయస్సార్ కూతురు షర్మిలతోనే సాధ్యమని వైఎయస్సార్ టీపీ నాయకురాలు జమున రాథోడ్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వైయస్సార్ టీపీ పార్టీ కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలం సుధాకర్, కామారెడ్డి నియోజకవర్గ ఇంచార్జి నీలం రమేష్, మహమ్మద్ తహేర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

రైతు వేదికలో నీటి గొట్టాలు పంపిణీ

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలోని రైతు వేదికలో పద్మపాని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రైతులకు వరిలో తడి పొడి సాగుపై అవగాహన సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు నీటి వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, నీటిని వృథా చేయకుండా, అధిక దిగుబడులు వచ్చేందుకు నీటి గొట్టాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ రాజలింగం, ఎంపీటీసీ కోదూరి సాయగౌడ్, పద్మపాని స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డినేటర్ మనోజ్‌కుమార్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి రవి, రైతులు పాల్గొన్నారు.

బోధన్ పట్టణాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

- మంత్రికి వినతి

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రభుత్వం పది కోట్ల రూపాయలు నిధులు మంజూరి చేయాలని బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ గురువారం పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును కలిసి విన్నవించారు. పట్టణంలో ప్రజల సౌకర్యార్థం మరిన్ని అభివృద్ధి పనులు చేయవలసి ఉన్నాయని వాటికి కావలసిన పది కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని మంత్రి కేటీఆర్‌ను కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించారని, త్వరలో నిధుల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారని వివరించారు. ఎమ్మెల్యే కృషితో పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరి హామీకి కృషిచేసిన ఎమ్మెల్యే షకీల్ ఆమెర్‌కు మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



మంత్రితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కంటివెలుగు గొప్ప పథకం

నవతెలంగాణ-వర్ని

కంటి వెలుగు గొప్ప పథకమని బాన్సువాడ టీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పోచారం సురేందర్‌రెడ్డి అన్నారు. గురువారం చందూర్ మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో సర్పంచ్ బొడ్డుల్లా సత్యానారాయణ ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని చేపట్టి రాష్ట్రంలోని ప్రతి ఒక్క వ్యక్తి మంచి చూపు పొందే విధంగా పేద ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు చేయిస్తుందని వివరించారు. అనంతరం చందూర్ గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించుకున్న కుటుంబ సభ్యులను కలిసి నూతన గృహ ప్రవేశానికి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మూడు కవిత అంబర్ సింగ్, సర్పంచులు కర్థం సాయి రెడ్డి, రవి, దేవి సింగ్, సత్యనారాయణ, చందూర్ పీఏసీఎస్ చైర్మన్ అశోక్, ఎంపీటీసీ శ్యామ్‌రావు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మాధవరెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సురేందర్‌రెడ్డి

పలు గ్రామాల్లో హత్ సే హత్ జోడో పాదయాత్ర

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హత్ సే హత్ జోడో పాదయాత్రను గురువారం నిర్వహించారు. మండలంలోని పిస్కిల్ గుట్ట, పెద్ద గుజ్జుల్, చిన్న గుజ్జుల్ లోంక తండా, దుర్గం, జెమిని తండా డప్పుతండా, బిర్మల్ తండా, కొత్త బాధి తండా, సోమరం, గోల్లడి తండాలో కాంగ్రెస్ పార్టీ హత్ సే హత్ జోడో పాదయాత్రను నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ నాయక్, మదర్, వెంకట్‌రెడ్డి, కామెల్లి బాలరాజు, లైన్ రమేష్, సంగెం రాజు, జస్వంత్ గౌడ్, బాణోత్ రాజు, గణేష్, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుభాష్‌రెడ్డి

అన్ని దానాల కంటే రక్తదానం గొప్పది

నవతెలంగాణ-మద్నూర్

అన్ని దానాల కంటే రక్తదానం గొప్పదని మండల కేంద్రానికి చెందిన అజయ్ తమ్మెవార్ అన్నారు. తన జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని దానాల కంటే రక్తదానం గొప్పదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రక్త దానం చేసి ఇతరుల ప్రాణాలు కాపాడాలని కోరారు. జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన అజయ్‌కు గ్రామస్తులు అభినందించారు.

సిద్ధి రామేశ్వర ఆలయ హుండీ లెక్కింపు

నవతెలంగాణ-భిక్కనూర్

మండల కేంద్రం శివారులోని దక్షిణ కాశీ శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయ హుండి లెక్కింపు కార్యక్రమాన్ని దేవాలయ శాఖ అధికారులు గురువారం చేపట్టారు. గత నాలుగు నెలలుగా భక్తులు స్వామివారికి సమర్పించిన హుండీ డబ్బులను లెక్కించగా 6 లక్షల 15 వేల 908 రూపాయలు వచ్చినట్టు ఆలయ కార్యనిర్వాహణ అధికారి శ్రీధర్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అందే మహేందర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన ఉపాధ్యాయుడు

నవతెలంగాణ-లింగంపేట్

పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న ఉమా అనే మహిళకు అయ్యపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి రజనికాంత్ గౌడ్ రక్తదానం చేసినట్టు రెడ్‌క్రాస్ మండలాధ్యక్షులు బొల్లు శ్రీకాంత్ తెలిపారు. డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న మహిళలకు రక్తం అవసరం ఉండడంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. దీంతో గ్రామస్తులు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడిని పలువురు అభినందించారు.

అవెన్యూ ప్లాంటేషన్ పరిశీలన



నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

నిజామాబాద్ మండలంలోని మల్లారం, గాంధీనగర్ గ్రామాల్లో అవెన్యూ ప్లాంటేషన్‌ను డీఆర్‌డీఓ చందర్ గురువారం పరిశీలించారు. తెలంగాణ క్రీడాప్రాంగణం, సీసీటీ పనులు, నర్సరీలు పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీడీవో మల్లేష్‌ని అభినందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మల్లేష్ ఎంపీ ఓ మధురిమ, మల్లారం సర్పంచ్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

అపురూపలో రెండవ రోజు బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని మామిడిపల్లి గ్రామ శివారులో గల అపురూప వెంకటేశ్వర ఆలయంలో రెండవ రోజు బ్రహ్మోత్సవాలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండవ పలురకాల సేవలు, పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ అమృతలత, విజయ, నరేందర్ రెడ్డి, సుజాత, మంజుల, రమాదేవి, వసంత, సుకేషిని, శ్రీనివాస్ రెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల కోసం మహిళల ఆందోళన

- కావాలనే కొందరు అడ్డుకుంటున్నరు
- తాత్కాలికంగా వేసిన షెడ్ల తొలగింపు
- న్యాయం చేయాలని వేడుకోలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇళ్ల స్థలాల కోసం మహిళల ఆందోళన నిర్వహించారు. కావాలనే కొందరు ఇండ్ల స్థలాలకు అడ్డు తగులుతున్నారని ఆందోళన చేశారు. డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం(బి) గ్రామంలోని సాయినగర్ కాలనీలో గల ప్రభుత్వ స్థలంలో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పలువురు మహిళలు గురువారం ఉదయం పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ స్థలంలో కొందరు అక్రమంగా వేసిన తాత్కాలిక షెడ్లను తొలగించారు. ప్రభుత్వ స్థలంలో షెడ్లు వేసుకున్న కబ్జాదారులకు, మహిళలకు మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. గంటన్నర పాటు గందరగోళం నెలకొనడంతో ఎస్ఐ కచ్చాకాయల గణేష్ పోలీసు సిబ్బంది తో రంగ ప్రవేశం చేసి ఇరువర్గాల వారిని సముదాయించారు. ఆర్టీసి చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఇటీవలే గ్రామంలోని ప్రభుత్వ స్థలంలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలనే ఉద్దేశంతో సర్వే నిర్వహించడానికి ఆదేశించారని, దీంతో కొందరు వ్యక్తులు తమ ఇళ్ళకు అనుకుని ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాలను కబ్జా చేసుకుని అందులో తాత్కాలిక షెడ్లు వేశారు. దీంతో ఆగ్రహానికి లోనైన మహిళలు అక్కడికి చేరుకుని షెడ్లను తొలగించడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఇళ్లు లేని పేదలకు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సర్వే జరిపిస్తే గ్రామానికి చెందిన కొందరు ఎకరంన్నర స్థలాన్ని కబ్జా చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యే స్పందించి వెంటనే పేదలందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసి డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఆందోళన కారులను ఎస్సై కచ్చకాయల గణేష్, ఆర్ఐ సంతోష్ సముదాయించడంతో శాంతించారు.



పేదలను సముదాయిస్తున్న ఎస్ఐ

పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ -(వేల్పూర్)ఆర్మూర్

మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం పీఆర్‌టీయూటీఎస్ ఆవిర్భావ దినోత్సవం పి ఆర్ టి యు భవనం ఆవరణలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గంట అశోక్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ లోకానికి పీఆర్‌టీయూటీఎస్ ఎనలేని సేవ చేస్తుందని కొనియాడారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కాంతయ్య మాట్లాడారు. ఈ సంధర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయులు గంగాధర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అంకం నరేష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వెంకట రమణ రెడ్డి, గాండ్ల రాంచందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవానందం, ప్రశాంత్ రెడ్డి, వినయ్ కుమార్, విజయ్ కుమార్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మమత, రాష్ట్ర కార్యదర్శులు నర్సయ్య, నంబి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ముత్తెన్న, మండల మహిళా ఉపాధ్యక్షురాలు శైలజ, కార్యదర్శి సురేష్, రామన్నపేట్, లక్కొర ప్రధానోపాధ్యాయులు అశోక్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

15న జోవియాలిటీ అఫ్ మాథెమాటిక్స్‌పై సెమినార్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఫిబ్రవరి 15 న జోవియాలిటీ ఆఫ్ మాథెమాటిక్స్ అనే అంశంపై నిర్వహించే సెమినార్ బ్రోచర్‌ను తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్ గుప్త వీసీ ఛాంబర్లో గురువారం ఆవిష్కరించారు. డిసెంబర్ 22 న జరిపే మాథెమాటిక్స్‌డే కార్యక్రమంలో భాగంగా ఈ సెమినార్ ను నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో మాథమాటిక్స్ విభాగానికి చెందిన కో ఆర్డినేటర్ శ్రీనివాస్,కో కన్వీనర్లు పద్మ, శ్వేత లు పాల్గొన్నారు.

యూనివర్సిటీ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ 2023 క్యాలెండర్, డైరీ ని గురువారం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ డి.రవీందర్ అవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ అందరి సహకారంతో తెలంగాణ యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఆర్వో జమీల్ అహ్మద్, ఏపీఆర్వో శ్రీనివాస్, భాస్కర్, ఏఈ వినోద్, అశోక్ వర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుల టీ షర్ట్‌ల ఆవిష్కరణ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

క్రీడలలో పాల్గొనే సౌత్ క్యాంపస్ బిక్కనూరుకు చెందిన విద్యార్థుల టీషర్ట్స్ లను తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్ గుప్త గురువారం వీసీ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ డైరెక్టర్ డాక్టర్ సంపత్, స్పోర్ట్స్ ఇంచార్జ్, సౌత్ క్యాంపస్ బిక్కనూరు డాక్టర్ సుధాకర్ గౌడ్, ఫిజికల్ డైరెక్టర్ బిఆర్ నేత, అసిస్టెంట్ పీడీ బిక్కనూరు శ్రీ ధర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైస్ చాన్స్ లర్ రవీందర్ మాట్లాడుతూ సౌత్ క్యాంపస్ భిక్కనూర్ కు చెందిన క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు ఒకే విధమైన డ్రెస్ కోడ్ పాటించాలని సూచించారు.

గర్ల్స్ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

గర్ల్స్ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ యూనివర్సిటీ పీడీఎస్‌యూ కమిటీ ఆధ్వర్యంలో చీఫ్ వార్డెన్ కు యూనివర్సిటీలో వినతిపత్రాన్ని గురువారం అందజేశారు.ఈ సందర్భంగా యూనివర్సిటీ పీడీఎస్ యూ కార్యదర్శి జయంతి, గర్ల్స్ హాస్టల్ సెక్రెటరీ బిందు లు మాట్లాడుతూ... నూతన బాలికల వసతిగృహం నిర్మించాలని, నాసిరకం ఫుడ్ వల్ల విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, మంచి ఫుడ్ పెట్టాలని, స్టడీ టేబుల్స్ ,కుర్చీలు తీసుకురావాలని ఫ్యాన్లు, లైట్లు, బెడ్ కార్ట్స్ ఇతర సమస్యలన్నిటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రవీణ, వివేకవర్ధిని, అమూల్య, గౌతమి, వర్ష తదితరులు పాల్గొన్నారు.

ప్రచారానికి కోట్లాది రూపాయలు

ప్రజాధనం వృథా : సీపీఐ



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ప్రచారంకోసం హోర్డింగ్‌లకు, స్థానిక పత్రికలకు, ఛానళ్లకు కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి తెలంగాణ రాష్ట్ర ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. సీపీఐ జిల్లా కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో సమాచార, పౌర సంబంధాల శాఖకు ఏకంగా 1000 కోట్ల రూపాయలు కేటాయించి ప్రభుత్వ పథకాల పేరుమీద దేశవ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రచారం కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ రాష్ట్రానికి వెళ్తే, ఆ రాష్ట్రానికి సంబంధించిన హోర్డింగ్‌లకు, స్థానిక పత్రికలకు, ఛానళ్లకు కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి తెలంగాణ రాష్ట్ర ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని అన్నారు. పౌర సంబంధాల శాఖలో విధులు నిర్వహిస్తున్న వారి జీతభత్యాలకు, అవసరాలకు గతంలోలా కేటాయించాలని కోరారు. ప్రస్తుత బడ్జెట్లో కేటాయించిన వెయ్యి కోట్ల రూపాయల బడ్జెట్ వెనక్కి తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు పెండింగ్ ఉన్న స్కాలర్ షిప్స్ లను, ఫీజు రియంబర్స్ మెంట్ కొరకు విడుదల చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సౌకర్యాలను మెరుగుపరచాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. సమావేశంలో సీపీఐ జిల్లా నాయకులు వై.ఓమయ్య, రఘురాం, పి. హనుమాన్లు, వెంకట్ పాల్గొన్నారు.

ప్రతి బీడీ కార్మికురాలికి రూ.2016జీవనభృతిని ఇవ్వాలి

- ఐఎఫ్‌టీయూ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రతి బీడీ కార్మికురాలికి 2016 రూపాయల జీవనభృతిని ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం డిచ్ పల్లి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కుడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న మాట్లాడుతూ కేసీఆర్ 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి బీడీ కార్మికురాలికి వెయ్యి రూపాయలు జీవనభృతి ఇస్తానని హామీనిచ్చి మర్చిపోయారన్నారు. 2018 ఎన్నికల్లో ప్రతి బీడీ కార్మికురాలికి 2016 రూపాయల జీవనభృతిని ఇస్తామని హామీ ఇచ్చి 28 ఫిబ్రవరి 2014 కటాఫ్ తేదీని పెట్టడం వలన బీడీ కార్మికులకు అన్యాయం జరిగిందని వివరించారు. కొంతమందికి మాత్రమే జీవనభృతినివ్వడం తగదని అన్నారు. బీడీకార్మికులందరికీ జీవనభృతి ఇవ్వని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఏరియా కార్యదర్శి కిషన్, జిల్లా నాయకులు మురళి, ఎఐపికెఎంఎస్ జిల్లా అధ్యక్షులు సాయ గౌడ్, సుజాత, స్వప్న, లక్ష్మి, స్వప్న, సుజాత, బలమని, నర్సవ్వ, బీడీ కార్మికులు పాల్గొన్నారు.



ధర్నాచేస్తున్న బీడీకార్మికులు

ఎంఈఓను సస్పెండ్ చేసి సమగ్ర విచారణ చేపట్టాలి: డీటీఎఫ్

నవతెలంగాణ-ఆర్మూర్

బాల్కొండ ఎంఈఓ అవినీతి అక్రమాలు, అధికార దుర్వినియోగంపై ఎంఈఓ ను సస్పెండ్ చేసి సమగ్ర విచారణ చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారికి డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు బాలయ్య,, ప్రధాన కార్యదర్శి ఎం రాజన్నలు గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు తెలిపారు . బాల్కొండ మండలం ఎంఈఓ మెండోరా ఎంఆర్సి ప్రారంభోత్సవానికి నిధుల సేకరణకు అక్రమ వసూళ్లకు సంబంధించి ఈ నెల 1న ఒక దినపత్రికలో ప్రచురితమైన వార్త కథనానికి స్పందించి జిల్లా విద్యాశాఖ అధికారి మరుసటి రోజు (2వ తేదీ) విచారణకు జిల్లాలోని ఒక సెక్టోరల్ అధికారిని ఆదేశించడంతో సదరు విచారణ అధికారి అదే రోజు విచారణకు బాల్కొండ వెళ్లారన్నారు. విచారణ అధికారి పక్షపాత వైఖరితో ఎంఈఓ కు అనుకూలంగా విచారించినట్లు ఆరోపించారు. అక్రమ వసూళ్లపై ఏర్పాటైన ప్రధానోపాధ్యాయుల కమిటీని ఎమ్మార్సీకి పిలిపించడం, ఎంఈఓ సమక్షంలోనే తూతూ మంత్రంగా విచారణ చేపట్టడం పక్షపాత వైఖరికి నిదర్శనమని అన్నారు. అక్రమ వసూళ్ల ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారిని సస్పెండ్ చేయకుండా విచారణకు ఆదేశించడం సరైంది కాదని తెలిపారు. మరో నాలుగు ఆర్థికపరమైన ఆరోపణలతో ఈనెల 3న విద్యాశాఖ అధికారికి లేఖ ఇచ్చామన్నారు. కాని బాల్కొండ ఎంఈఓ సస్పెన్షన్ విషయంలో ద్వంద ప్రమాణాలు పాటించడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి తీవ్రమైన ఆర్థికపరమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న బాల్కొండ ఎంఈఓ విషయంలో సమగ్ర విచారణ చేపట్టే ముందు సస్పెన్షన్‌కు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ ఢంకా మోగడం ఖాయం

- మాజీ ఎమ్మెల్సీ భూపతి రెడ్డి
- టీపీసీసీ ప్రధానకార్యదర్శికె.నాగేష్ రెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రాబోయే ఎన్నికల్లో అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ విజయ ఢంకా మోగడం ఖాయమని మాజీ ఎమ్మెల్సీ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ డాక్టర్ భూపతిరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కె.నాగేష్ రెడ్డి లు ధీమా వ్యక్తం చేశారు. హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా గురువారం డిచ్ పల్లి మండలంలోని ధర్మారం(బి) గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల్లో పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సందేశాన్ని ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి, నాగేష్ రెడ్డి లు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటు నదని, కానీ క్షేత్ర స్థాయిలో 8 గంటలు కూడా విద్యుత్ రావడం లేదన్నారు. పంటలు ఎండిపోతున్నాయని రైతులు రోడ్లపైకి వచ్చి నిరసన ప్రదర్శనలు చేస్తుంటే ప్రభుత్వానికి కండ్లు కన్పించడం లేదని విమర్శించారు. 8 ఏళ్ల కాలంలో రూరల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి శూన్యమని పేర్కొన్నారు. వచ్చేఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముప్పగంగారెడ్డి, అమృతాపూర్ గంగాదర్, పొలసాని శ్రీనివాస్, వాసుబాబు, శ్యాంసన్, ధర్మాగౌడ్, మురళి, రాజేశ్వర్, ఇబ్రహీం, సాయారెడ్డి, మల్కయ్య, భాస్కర్‌రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి అథ్లెటిక్స్‌కు కేజీబీవీ విద్యార్థిని

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థిని జాతీయ స్థాయి అథ్లెటిక్స్ కు ఎంపికైనట్లు పాఠశాల ప్రత్యేక అధికారిని ప్రగతి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 2022 డిసెంబర్ 23, 24 తేదీల్లో నిజామాబాద్ లో నిర్వహించిన జిల్లా స్థాయి 600 మీటర్ల పరుగు పందెంలో జి. నిఖిత ఎంపికైందని అన్నారు. ఈనెల 11,12, 13 తేదీల్లో బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరిగే జాతీయ స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. అక్కడ కూడా మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని నిఖితను అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎం. సంధ్య పాల్గొన్నారు.



ఎంపికైన విద్యార్థిని

సీఎంఆర్ఎఫ్‌తో పేదల వైద్యానికి భరోసా



చెక్కు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ముఖ్యమంత్రి సహాయ నిధితో పేదల వైద్యానికి ఎంతో భరోసా లభిస్తుందని బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల నాయకులు పాలెపురవి కిరణ్ అన్నారు. గురువారం మండలంలోని నాగపూర్ లో గ్రామానికి చెందిన లబ్దిదారు సత్తెమ్మకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరు చేసిన రూ.35 వేల ఆర్థిక సహాయం చెక్కును బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాదుల రాజన్నతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ రాకేష్, కార్యకర్తలు రాజేశ్వర్, వెంకటేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న విగ్రహం తొలగించిన వారిని శిక్షించాలి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మోర్తాడ్‌లో సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని తొలగించిన వారిని కఠినంగా శిక్షించాలని బీఎస్పీ నాయకులు విజయ్ అన్నారు. సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని తొలగించడంతో మోర్తాడ్‌లో నాలుగురోజులనుంచి దీక్ష చేస్తున్న గౌడకులస్తులకు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం నుండి గురువారం మద్దతు తెలిపారు. ఈ కుట్రకు కారకులైన వారిని శిక్షించే వరకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో రూరల్ నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలుంటే పరిష్కరించుకోండి

నవతెలంగాణ-నందిపేట్

విద్యుత్ వినియోగదారులందరు ఏవైనా సమస్యలు ఉంటే నందిపేట్, మాక్లూర్ మండల ప్రజలు పరిష్కరించుకోవాలని ఏడీఈ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం మాక్లూర్ మండలంలోని గొట్టుముక్కల సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సీజీఆర్ఎఫ్(విద్యుత్ వినియోగదారుల పోరం సమావేశం) నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు లేదా వినియోగదారులకు ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే పరిష్కరించుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-ముప్కాల్

మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ సామ పద్మ అధ్యక్షతన మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసినటు మండల అభివృద్ధి అధికారి దామోదర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పలు శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని సూచించారు. ఈ విషయాన్ని ప్రజాప్రతినిధులు, గ్రామ, మండల స్థాయి అధికారులు గ్రహించాలని కోరారు.

ఏఐఎఫ్‌డీఎస్‌లో విద్యార్థుల చేరికలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

పలువురు విద్యార్థులు గురువారం ఏఐఎఫ్‌డీఎస్‌లో చేరారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా మేత్రి రాజశేఖర్ పాల్గొని నూతన విద్యార్థి నాయకులకు కండువాలు వేసి వారిని సంఘంలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆమయన మాట్లాడుతూ.. బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులు కేటాయించకపోవడం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించడమే అని అన్నారు. నిధులు లేకుండా నాణ్యమైన విద్య ఏ రకంగా సాధ్యమైతదో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. యూనివర్సిటీల అభివృద్ధిని పూర్తిగా విస్మరించి ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులను గాలికి వదిలేసి విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. పాలక పార్టీలకు రానున్న రోజులలో తగిన గుణపాఠం చెప్పడానికి విద్యార్థి లోకం విద్యార్థి ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గోపాల్, మయూరి, సదాశ్రీ, రాజేశ్వరి, సాయి సాత్విక్, మల్లమారి విన్నూ, పి.మధునిక ,స్పందన సంతోష్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

తొర్తిలో వైభవంగా శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని తొర్తి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 8 న మొదలయ్యాయని, 13 వరకు కొనసాగుతాయని ఆలయ ప్రధానార్చకులు రమాచార్యులు, తొర్తి గ్రామ ప్రజలు తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం నిత్యహోమం, ఎదురుకోలు, స్వామి వారి కల్యాణం, సోమవారం అన్నదానం, నాగవెల్లి, జాతర జరుగుతాయని చెప్పారు.

నకిలీ గల్ఫ్ ఏజెంట్ల నుంచి రక్షణకు

ఆత్మరక్షణ కమిటీల ఏర్పాటు

నవతెలంగాణ-ఆర్మూర్

జిల్లాలో చెలరేగిపోతున్న గల్ఫ్ నకిలీ ఏజెంట్ల బారి నుండి అమాయకులను కాపాడుకోవడానికి ఆత్మరక్షణ కమిటీల ఏర్పాటు చేసినట్టు ప్రవాస భారతీయుల హక్కుల సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు కోటపాటి నరసింహ నాయుడు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..నిజామాబాద్ జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్ల ఇష్టారాజ్యం నడుస్తోందన్నారు. ట్రావెల్స్ పేరుతో ఆఫీసులు పెట్టి కొందరు ఏజెంట్లమని చెప్పుకొని, మరి కొందరు నకిలీ ఏజెంట్లు అమాయకుల నుండి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు. పాస్ పోర్ట్ మెడికల్ చెక్ అప్ పేరుతో మరికొంత ఖర్చు పెట్టిస్తున్నారని తెలిపారు. షేక్ బషీర్ అనే నకిలీ ఏజెంటు 500 మందికి పైగా వ్యక్తుల నుండి 2 నుండి 3 కోట్లు రూపాయలు వసూలు చేసి పరారయ్యాడని అన్నారు. మెడికల్ చెకప్ పేరుతో నిజామాబాద్ లో బోర్డు పెట్టుకొని విజయ శ్రీ డయాగ్నొస్టిక్ పేరుతో షేక్ బషీర్‌తో కుమ్మక్కు అయ్యి ప్రతి ఒక్కరి నుండి 5600 వసూలు చేసాడని, సుమారుగా ఒక్క బషీర్ పంపిన వారి నుండి 28 లక్షలు వసూలు చేశాడని అన్నారు. దీనిపై బాధితులు నెల క్రితం డిచ్‌పల్లి పోలీసులకు, సీపీకి ఫిర్యాదు చేసినప్పటికీ షేక్ బషీర్‌ను పట్టుకోలేదని, విజయ డయాగ్నొస్టిక్ యజమానిపై చర్యలు తీసుకోలేదని అన్నారు. స్వయంగా తామే కమిటీలుగా ఏర్పడి ఏజెంట్లు మోసం చేసినట్లుగా తెలిస్తే మండలంలోని కమిటీ సభ్యులు ఏకమై నకిలీ గల్ఫ్ఏజెంట్ల పని పట్టాలని అన్నారు, ఈనెల 14న నిజామాబాద్ కలెక్టర్ ఆఫీసు ముట్టడి చేపట్టి గల్ఫ్ ఏజెంట్ బషీర్ ను అరెస్టు చేసి చెల్లించిన డబ్బులు తిరిగి ఇప్పించాల్సిందిగా డిమాండ్ చేస్తూ అక్కడే నిరవధిక ధర్నా నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా టౌన్ అధ్యక్షులు మహద్ ఇబ్రహీం ,షేక్ ఫయాజ, మాక్లర్ ఇమ్రాన్, స్వరూప ,రాకేష్ ,అజీమ్ తదితరులు పాల్గొన్నారు.